విద్యుత్ డీఈఈ రంగారావుని నిర్బంధించిన నాయుడు వీధి వాసులు..

విద్యుత్ కోతలతో విసుగుచెందిన వైనం



విశాలాంధ్ర -సాలూరు: పట్టణంలో సోమవారం నుండి బుధవారం వరకు నిర్వహించిన శ్రీ శ్యామ లాంబ పండుగ లో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం తో మూడు రోజుల పాటు విద్యుత్ సరఫరా లేకపోవడం తో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం సిరిమానోత్సవం అయిన తరువాత కొన్ని వీధులకు విద్యుత్ పునరుద్ధరించినప్పటికీ మరికొన్ని వీధులకు బుధవారం రాత్రివరకు విద్యుత్ సరఫరా లేని పరిస్థితి నెలకొంది.దీనితో విసుగుచెందిన నాయుడువీధి వాసులు విద్యుత్ పునరుద్దరణ కోసం అటువైపుగా వచ్చిన ఎలక్ట్రికల్ డిఈఈ రంగారావును నాయుడు వీధి రామమందిరంలో నిర్బందించి తాళం వేశారు.బుధవారం ఉదయం నుండి వివిధ వీధులవారు రోడ్డు ఎక్కి నిరసన తెలియజేస్తుండగా రాత్రి అయినా విద్యుత్ పునరుద్ధరించక పోవడంతో ప్రజలు విసుగుచెందారు.సిరిమానోత్సవం లేని వీధులు అయిన రామా కాలనీ కి,కొంకివీధి లాంటి వీధులకు కూడా విద్యుత్ లేకపోవడం తో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు వాపోయారు.బుధవారం రాత్రి వరకు విద్యుత్ సరఫరా పునరుద్దరణ చేయకపోవడం చూస్తుంటే పండుగ సందర్భంగా విద్యుత్ సరఫరా నిర్వహణ లో విద్యుత్ అధికారులు దారుణంగా విఫలమయ్యారని వారన్నారు.పట్టణ,గ్రామీణ సిఐలు అప్పలనాయుడు, రామకృష్ణ అక్కడకు చేరుకొని ప్రజలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.విద్యుత్ పునరుద్ధరిస్తేనే విడిచిపెడతామని ప్రజలంతా తెగేసి చెప్పారు. ప్రస్తుతం రామమందిరం వద్ద పోలీసులు కాపలా కాస్తున్నారు.ఇదిలా ఉండగా స్థానిక బోసుబొమ్మ జంక్షన్ వద్ద కూడా జాతీయ రహదారిపై విద్యుత్ పునరుద్ధరణ చేయాలని పట్టణ వాసులు ఆందోళన చేపడుతున్నారు.

అకాల వర్షాలు...రైతుల అవస్థలు

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: ఉదయం వేళ భానుడి భగభగ మధ్య సాయంత్రం అయ్యేసరికి ఆకాశంలో మబ్బులు ఏర్పడి అకాల వర్షాలు కురుస్తుండడం ఒక విధంగా ప్రజలు ఉక్క పూత, వేసవి తాపం నుంచి ఉపసంహణం పొందుతున్నప్పటికీ, రైతులు మాత్రం అపార నష్టాన్ని చూస్తున్నారు. మండల పరిధిలో చాలావరకు రైతాంగం వేసవికాలంలో ఆయా పంట పొలాల్లో వేసవి నువ్వులను సాగు చేస్తారు. పంట చేతికి వచ్చే చివరి దశలో అకాల వర్షాలు నువ్వు పంట రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. పంట నూర్చే దశలో వర్షాలు కురుస్తుండడంతో నువ్వు పంట తడిసి ముద్దవుతుంది. దీంతో నువ్వులు రంగు మారడం పంట కుళ్ళిపోవడమంటే పరిస్థితి ఉంది. వేసవిలో వర్షాలు హఠాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురుస్తున్నడం ఇటు ప్రజలను కూడా భయభ్రాంతులకు గురిచేస్తుంది. బుధవారం సాయంత్రం మండలంలోని వెంకంపేట చిన్న బండపల్లి ఎంఆర్ నగరం, పెద్ద బండపల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది ఎక్కడికి అక్కడ వర్షం నీరు రోడ్లపై నిలిచిపోయి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలకు వెళ్లే రహదారులు చాలాచోట్ల గోతులమయంగా మారిన సంగతి తెలిసిందే.

సేంద్రియ విధానం లో నవధాన్యాల సాగు.. రైతులకు బహుబాగు

రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర -కురుపాం: సేంద్రియ విధానంలో నవధాన్యాల సాగు రైతులకు ఎంతగానో మేలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రైతాంగాన్ని ప్రోత్సాహించేందుకు కల్పిస్తున్న అవకాశం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విప్ ,ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సూచించారు. బుధవారం కురుపాం రైతు భరోసా కేంద్రంలో సేంద్రీయ రైతులకు ఉచితంగా అందిస్తున్న నవధాన్యాల విత్తనాలు కిట్ ను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కురుపాం ఎపి సిఎన్ఎఫ్ ప్రోజెక్ట్ ఆధ్వర్యంలో 8310మంది రైతులు 2353ఎకరాల్లో నవధాన్యాల సాగు చేసేందుకు సిద్ధంగా ఉండటం అభినందనీయమని అన్నారు. ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి ,మండల కన్వీనర్ కెవికొండయ్య ,నాయకులు ఆకుల రమేష్,వెంపటాపు భారతి ,పత్తిక మాసయ్య ,సిఎన్ఎఫ్ సిబ్బంది ,పూతిక వలస ,సీతంపేట ,కురుపాం ,రస్తాకుంటుబాయి ,దురిబిలి ,సూర్యనగరం రైతులు పాల్గొన్నారు.

ఇంటింటికీ రేషన్ విధానానికి మంగళం

ఎండియు వాహనాలను నిలిపివేస్తున్న ప్రభుత్వం

రోడ్డున పడనున్న ఆపరేటర్లు, హెల్పర్లు

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: గతంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటింటికి రేషన్ విధానాన్ని మార్చి 2021లో ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రక్రియకు మంగళం పాడి, పాత పద్ధతిలోనే నిత్యవసర సరుకులు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వాస్తవానికి గతంలో నిత్యవసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా ప్రతినెల 1వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ప్రజలకు అందించేవారు. ఎండియు వాహనం ద్వారా సరుకులు అందించే సమయంలో ప్రజలు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనే భావనతో రానున్న జూన్ 1వ తేదీ నుంచి ప్రభుత్వం పాత పద్ధతిలోనే రేషన్ అందించేందుకు సన్నద్ధమైంది.అయితే మరల పాత విధానంలో రేషన్ అందజేస్తే డీలర్లు అద్దె ప్రాతిపదికన షాపులు నిర్వహించాల్సి ఉంటుంది.ఇలా నిర్వహిస్తే కార్డుదారులు కొన్ని ఇబ్బందులను కూడా ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుంది. ఇది ఇలా ఉండగా 2021లో ఇంటింటికి రేషన్ విధానానికి వైఎస్ఆర్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో వందలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిగాయి. ఈ విధానాన్ని నిలిపేందుకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో రాష్ట్రంలోని వేలాదిమంది ఎండియు వాహన ఆపరేటర్లు హెల్పర్లు రోడ్డున పడే పరిస్థితి నెలకొంటుంది. ఎండియూ వాహనాల్లో నిలిపివేసే పరిస్థితి రావటంతో ఆ వాహనాలపై ఆధారపడే జీవించే డ్రైవర్లు హెల్పర్లు ప్రభుత్వం వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఉద్యోగాలు కొనసాగించే విధంగా దృష్టి సారించి మా కుటుంబాలను రోడ్డున పడకుండా ఆదుకోవాలని కోరుతున్నారు.

బిటెక్ విద్యార్థి జేమ్స్ పై దాడి అమానుషం : సిపిఐ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: తిరుపతి లో ఎస్సీ జేమ్స్ పై దాడి మొత్తం సమాజాన్ని ఉలిక్కి పడేలా చేసిందని, ఇది ముమ్మాటికీ పోలీసుల నిర్లక్ష్యమేనని, వెంటనే దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేసారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి మోహన్ బాబు యూనివర్శిటీ (విద్యానికేతన్) లో చదువుతున్న బి.టెక్ విద్యార్థి హీరో జేమ్స్ అనుపల్లిపై జరిగిన దారుణ ఘటన దేశవ్యాప్తంగా ప్రతి న్యాయపరమైన మనిషి గుండెను కలచి వేస్తుందన్నారు. అతడి జూనియర్ యశ్వంత్, అతడి అనుచరులు రౌడీషీటర్లు రుపీ, చోటా బ్లేడ్, మే 13, 2025న కరకంబడిలోని ఎస్విసి ఈ ఇంజినీరింగ్ కాలేజీ వద్ద అతడ్ని కారులో బలవంతంగా ఎక్కించి, హాకీ స్టిక్కులు, రాడ్లు, కత్తులతో దారుణంగా కొట్టారు. అక్కడితో ఆగకుండా, తిరుచానూరు లోని ఎలైట్ పార్క్ హెూటల్ కు తీసుకెళ్ళి, హోటల్ యజమాని పవన్ తో కలిసి కుల దూషణ చేయడంతో పాటు, నోట్లో మూత్రం పోయించి, చెట్టుకు కట్టేసి మరింత అనాగరికంగా వేధించారన్నారు. ఈ ఘటన జరిగిన అనంతరం బాధితుడు తిరుచానూరు పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించాడు. కానీ పోలీసులు బాధితుడి వాంగ్మూలాన్ని తిరస్కరించి, ప్రధాన నిందితుల పేర్లను తొలగించమని ఒత్తిడి చేశారు. తాను అసలైన దాడికి గురైనప్పటికీ, తిరుగుదాడి కేసు పెడతామని బెదిరింపులకు పాల్పడ్డారు. ఇది పోలీసు వ్యవస్థలోని లోపాలు తెలియజేస్తున్నాయన్నారు. నిష్పక్ష పోలీస్‌స్టేషన్ లో బాధితుడి ఫిర్యాదును తీసుకోకుండా ఒత్తిడి చేసిన పోలీసు సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విద్యా సంస్థ యాజమాన్యాన్ని చట్టపరంగా విచారించి, క్యాంపస్‌లో కులవివక్ష తీరుపై నిర్దాక్షిణ్యంగా స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, సినియర్ నాయుకులు బొత్స మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీకూలీని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని చినబోగిలి గ్రామంచెందిన అరుణ ఉపాధి హామీపనికివెళ్లి ప్రమాదవశాత్తు గాయపడిన సంగతి తెలుసుకున్న ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర బుధవారం పరామర్శించారు. ప్రమాదంలో కాలికి తీవ్ర గాయమైన సంగతి తెలుసుకున్న ఎమ్మెల్యే పార్వతీపురం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో ఎమ్మెల్యే హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి బాధితురాలితో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో కాళ్లు విరిగిపోయిందని ఆమెచెప్పడంతో తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. వైద్యులతో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందించాలని ఆదేశించారు. అలాగే బాధితురాలికి తనవంతుగా కొంత ఆర్థిక సాయంను ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు.

నేడు అరుకుపార్లమెంటుస్థాయి మహానాడు

విశాలాంధ్ర -పార్వతీపురం: పట్టణంలోని రాయగడ రోడ్లో చివరలోగల టిటిడి కళ్యాణ మండపంలో గురువారం అరుకు పార్లమెంటుస్థాయి మహానాడును నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర తెలిపారు. మొట్టమొదటిసారిగా పార్వతీపురంలో అరకు పార్లమెంటు మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహానాడును తలపించే విధంగా అరుకు పార్లమెంటు మహనాడు ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పండుగకు ప్రతి టిడిపి కార్యకర్త విచ్చేసి విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. పార్లమెంట్ స్థాయి మహానాడు కనుక జిల్లాలోని నాలుగు అసెంబ్లీ స్థానాల పరిధిలో ఉన్న టిడిపి క్యాడర్ అంతా రానుంది.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర -బెలగాం : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కావున ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఎ. శ్యామ్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలు బుధవారం ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా స్థానిక ఆర్సీఎం ప్రభుత్వ కార్యాలయాల సముదా యం వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పచ్చ జెండా ఊపి యోగాంధ్ర ర్యాలీని ప్రారంభించారు. ఆర్సీఎం ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా అధికారులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని యోగాసనాలను చేశారు. ఈ సందర్భంగా యోగాంధ్ర పోస్టరును, యాప్ ను ఇతర అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల ముందు నుంచే గ్రామ, మండల స్థాయిలో యోగా కార్యక్రమాలను నిర్వహించి యోగాంధ్రకు రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిం దన్నారు. ప్రతీ ఒక్కరూ యోగాంధ్ర యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, జిల్లా ఆయుష్ వైద్యాధికారి డా. బి. సుశీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. ఎం. వినోద్ కుమార్, డా. టి. జగన్మోహనరావు, మునిసిపల్ కమిషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ అధికారులు, యోగా శిక్షకులు పాల్గొన్నారు.

పాల్టీ వ్యాన్-మోటార్ సైకిల్ ఢీ

ముగ్గురికి గాయాలు - ఒకరు మృతి

మృతుడు నారు

క్షతగాత్రులు అనంత్, అర్జు

విశాలాంధ్ర -బెలగాం: పౌల్ట్రీ వ్యాన్-మోటార్ సైకిల్ ఢీకొనడంతో ముగ్గురికి గాయాలు కాగా, వారిలో ఒకరు మృతిచెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఒడిషా రాష్ట్రం కొరాపుట్ జిల్లా బందుగాం బ్లాక్ పెద వల్లడ పంచాయతీ జగ్గుగూడ గ్రామానికి చెందిన కద్రక నారు(35) బైక్ పై పార్వతీపురం మండలం రంగాలగూడ గ్రామంలోని ఒక వివాహ కార్యక్రమానికి తన కుటుంబ సభ్యులు కద్రక అనంత్, కద్రక అర్జులతో కలసి వచ్చి తిరిగి జగ్గుగూడ వెళ్తుండగా రంగాలగూడ గ్రామం శివార్లలో ఉన్న మలుపు తిరుగు తుండగా ఎదురుగా ఒడిషా రాష్ట్రానికి చెందిన పౌల్ట్రీ వ్యాన్ వచ్చి ఢీకొంది. ఈ ఘటనలో నారు, అనంత్, అర్జులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించి పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అందులో నారు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చ్యురీకి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు గాయవడ్డ మిగిలినవారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ప్రత్యమ్నాయ జీవో ఇచ్చాకే స్పెషల్ డీఎస్సీ నిర్వహించాలి

ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ నాయకులు

విశాలాంధ్ర-పాడేరు : ప్రభుత్వం ప్రత్యమ్నాయ జీవో జారీ చేసి నాకే స్పెషల్ డిఎస్సి నిర్వహించాలని ఆదివాసి స్పెషల్ డిఎస్ సాధన కమిటీ జిల్లా చైర్మన్ కుడుముల కాంతారావు జిల్లా కన్వీనర్ సాగిన ధర్మానపడాల్ కో కన్వీనర్ కూడా రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రభుత్వంతో దవ దఫాలుగా జరిగిన చర్చలలో భాగంగా ఈనెల 20వ తారీఖున రాష్ట్ర కేబినెట్ సమావేశంలో స్పెషల్ డిఎస్సి పై 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ పై చర్చిస్తారని భావించాం కానీ అటువంటి చర్చ లేకపోవడం వలన ఈనెల 25వ తారీఖున భవిష్యత్ కార్యచరణ రూపొందించి ఈ మెగా డీఎస్సీ లోనే 5 షెడ్యూల్ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలని లేద 5 షెడ్యూల్ ప్రాంతంలో గల పోస్టులన్నీ మినయించి ప్రత్యామ్నాయ జీవో ఇచ్చిన తర్వాత ఏజెన్సీ ప్రాంతాల్లో స్పెషల్ డి ఎస్ సి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు.డిమాండ్ ను పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈనెల 25న జరుగు సదస్సు లోగా అన్ని మండలాల్లో ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో మండల సదస్సులు ఏర్పాటు చేసి అన్ని మండలాల్లో గల ముఖ్యమైన నాయకులతో ఈనెల 25వ తారీఖున కార్యచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో సలహాదారులు సలీం మాస్టర్ చీకటి నాగేశ్వరరావు గారు కోకన్వీనర్ వంతల నాగేశ్వరరావు భాను సిహెచ్ రావు ధనుంజయ్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా శెట్టి సునీత ఆధ్వర్యం లో బుధవారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ అధికారిని సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్నింటిలోనూ ముందంజలో ఉండాలని అన్ని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవకు 26 వరకు నమోదు కు అవకాశం

విశాలాంధ్ర-బలిజిపేట: అన్నదాత సుఖీభవ లో నమోదు కు ఈనెల 25 వరకు సమయం ఉందని, రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలెను.రైతు 1బి ఆధార్ నెంబర్ కు అనుసంధానం అయి ఉండాలి, హౌస్ హోల్డ్ సర్వే లో ఉండాలి . రైతులు వారి 1బి, ఆధార్ నెంబర్ తో రైతు సేవ కేంద్రాలలో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులును సంప్రదించి నమోదు చేసుకోవలెను.

మండల హెడ్ క్వార్టర్ లో పడకేసిన పారిశుధ్యం

విశాలాంధ్ర -జీకే వీధి: గూడెం కొత్త వీధి మండలంలోని మండల కేంద్రం లో నిత్యం అధికారులు తిరుగుతున్న మండల గూడెం కొత్త వీధి హెడ్ క్వార్టర్లో పరిశుభ్రతకు నోచుకోని డ్రైనేజీలు నిత్యం దర్శనమిస్తున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కూడలి జంక్షన్ రహదారి వెంబడి నిత్యం రాకపోకలు సాగిస్తూనేనున్నారు కానీ పట్టించుకోవడం లేదు. రహదారికి ఇరువైపులా మురుగు కాలువలు లో వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్లు ఇతర చెత్తా చెదారం తో కూరుకుపోయి దోమలు విపరీతంగా పెరిగిపోవడమే కాకుండా తీవ్రమైన దుర్గంధం వాసన వెదజల్లుతుంది.జీ.కే వీధి పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ లోపం గానే కనిపిస్తుందని, కార్యదర్శికి చెప్పి ఐదు రోజులు అవుతున్న పట్టించు కోలేదుని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని హెడ్ క్వార్టర్ దుకాణదారులు వాహన చోదకులకు పర్యటకులకు దుర్వాసనతో భరించలేకపోతున్నామని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి మండల కేంద్రం కూడలి జంక్షన్ మురుగు కాలువలో కూరుకు పోయిన చెత్తా,ప్లాస్టిక్ కవర్లు,వాటర్ బాటిల్స్ ను తొలగించి మురుగు కాలువలను శుభ్రంగా చేయాలని,లేనియెడల పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని స్థానికులు తెలిపారు.

దోమల నివారణకు యాంటీ లార్వా పిచికారి

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-జి.మాడుగుల: స్థానిక పీహెచ్‌సీ ఆరోగ్య విస్తారణధికారి నడిగంట్ల ప్రకాశ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో సైపేనాక్స్ ఎబైట్ లార్వా ద్వారా దోమల నివారణకు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. మండల కేంద్రంలో దోమ కాటుకు సబంధించి విశాలాంధ్ర దినపత్రికలో ఈ నెల 20న దోమలు బాబోయి దోమలు అనే ప్రత్యేక కథనం ప్రచురించింది. దీంతో స్పందించిన వైద్యాధికారులు బుధవారం దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ.. జాతీయ రహదారి ఇరువైపుల డ్రైనేజీ నిర్మాణాల కోసం తీసీన గోతుల్లో వ్యర్థలతో కూడిన నీరు నిలువ ఉండడంతో దోమలు పెరిగి జనవాసలపై దాడు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది నూకరాజు, గిరిధర్, శోభన్‌బాబు, ఆశలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచినందుకు ఎస్ఐకు ప్రశంసాపత్రం

నగదు బహుమతి అందిస్తున్న ఎస్పీ అమిత్ బర్దర్



విశాలాంధ్ర-చింతపల్లి: గంజాయి కేసుతో సంబంధం ఉన్న పాత నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచినందుకుగాను అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ చేతుల మీదుగా తనకు ప్రశంసా పత్రం, నగదు బహుమతి అందజేశారని ఎస్సై వెంకటరమణ అన్నారు. స్థానిక ఏఎస్‌పి నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు గంజాయి కేసుతో సంబంధం ఉన్న ముద్దాయిలను పట్టుకునేందుకు తమిళనాడు రాష్ట్రం వెళ్ళి, గాలింపు చర్యలు చేపట్టి, గంజాయితో సంబంధం ఉన్న పాత నేరస్తులను పట్టు పట్టుకోవడంలో భాగంగా ప్రతిభ కనబరిచినందుకు గాను స్థానిక ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్ దృష్టికి విషయాన్ని తీసుకు వెళ్లడంతో ఎస్పి అమిత్ బర్దర్ తనను పాడేరులో అభినందించడంతో పాటు ప్రశంసాపత్రం, నగదు బహుమతి ని అందజేసినట్లు వెంకటరమణ తెలిపారు. తాను చేసిన కృషిని గుర్తించిన అల్లూరి జిల్లా ఎస్పి అమిత్ బర్దర్, స్థానిక ఏఎస్పి నవజ్యోతి మిశ్రాలకు, విధులలో తనకు సహకరించిన పోలీసు ఉన్నత అధికారులు, తోటి ఉద్యోగులు, సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కొడుకు హఠాన్మరణంతో... కుప్పకూలిన తల్లి

సంతవలసలో విషాధ సంఘటన



విశాలాంధ్ర-దుంబ్రిగుడ: కన్నపేగు తెంచుకొని అల్లారి ముద్దుగా పెంచుకున్న కుమారుడు హఠత్తు మరణంతో తల్లి గుండె కుప్పకూలిన హృదయ విదారక సంఘటన మండల కేంద్రం లోని సంతవలసలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు. సంతవలస గ్రామానికి చెందిన గొల్లోరి పండు(43) ఇంటి నుంచి బయలుదేరి బజారుకు వచ్చారు. జాతీయ రహదారికి ఆనుకుని చికెన్ దుకాణం ఎదురుగా హఠత్తుగా పడిపోయి ముక్కు, నోటి వెంట రక్తం కక్కుతూ కుప్పకూలి పోయాడు. స్థానికులు 108కు సమాచారం అందించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు సిబ్బంది నిర్ధారించారు. విషయాన్ని తెలుసుకున్న బాధిత కుటుంబీకులు మృతదేహం వద్ద బోరుమన్నారు. మృతుడి తల్లి గొల్లోరి మొత్తి(65) కొడుకు మృతదేహం వద్ద చేరుకుని విలపిస్తూ కుప్పకూలిపోయింది. బాధితురాలిని స్థానిక పీహెచ్సీలో తరలించారు. అక్కడి వైద్య సిబ్బంది సఫర్యాలు చేశారు. గుండెపోటుతో ఆమె మృతి చెందారని వైద్య సిబ్బంది నిర్ధారించడంతో కుటుంబీకులు బోరుమన్నారు. గంట వ్యవధిలోనే కుమారుడు, తల్లి మృతి చెందడంతో విషాదఛాయలు అలముకుంది. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, బాల కుమార్తె ఉన్నారు.

విష జ్వరాలు ప్రభలిన గిరి గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయండి

సిపిఐ అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

విశాలాంధ్ర-చింతపల్లి : అకాల వర్షాల కారణంగా మన్య ప్రాంతంలో వాతావరణ మార్పుల వలన అంతుబట్టని వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రబలి మన్యంలోనే అనేక గ్రామాలు మంచం పట్టాయని, దీంతో ఆసుపత్రులు కిటకిటలాడే పరిస్థితి ఏర్పడిందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వేసవికాలం కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో అకారణంగా కురుస్తున్న అకాల వర్షాలతో మన్య ప్రాంతం ఒక్కసారిగా చల్లబడటంతో పాటు వాతావరణం లో చోటు చేసుకున్న వివిధ మార్పుల కారణంగా ప్రతి గ్రామంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయన్నారు. చింతపల్లి, జికె విధి మండలాలతో పాటు కొయ్యూరు మండలంలోని వీటి ఉధృతి అధికంగా ఉందన్నారు. వాతావరణ మార్పుల వలన వ్యాధులు విజృంభించకుండా ప్రతి గ్రామంలోనూ పరిసరాల పరిశుభ్రతను పాటించడంతోపాటు అవసరమైన ప్రతి చోట మలాథియాన్ పిచికారి పనులు చేపట్టాలని అదే క్రమంలో జ్వరాలు ప్రబలైన గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మంచం పట్టిన మన్యం లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-చింతపల్లి: మంచం వట్టిన గిరిజన గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్. గూడెం కొత్తవీధి పార్టీ మండల నాయకులు గడుతూరీ సత్యనారాయణ లతో కలిసి చింతపల్లి లో విలేకరులతో మాట్లాడారు. గిరిజన గ్రామాలలో ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో జ్వర బాధితులు ఉన్నారని, జలుబు, జ్వరం, తలనొప్పి, పొడి దగ్గులతో గిరిజనులు బాధపడుతూ మంచాన పడ్డారని, ఆదుకోవలసిన వైద్యారోగ్యశాఖ, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఐటీడీఏ కనీసం కదలలేదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పదుల సంఖ్యలో రోజు జ్వర బాధితులు వస్తున్నారని, జ్వర బాధితులకు అందుబాటులో అన్ని రకాల మందులు ఉంచాలన్నారు. జ్వర బాధితులకు ఒక్కొక్కరికి ఉచితంగా 10 కేజీల బియ్యం, రెండు కేజీల కందిపప్పు. కేజీ పంచదార, ఒక లీటర్ వంటనూనె ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాతావరణం మార్పులతో. వర్షాలు పడటంతో కలుషి తమైన ఊట నీరు తాగటం వలన అనేకమంది గిరిజనులు మంచం పట్టారన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం లో భాగంగా త్రాగునీటి. బోర్లు కొట్టి పైపులు వేసి రెండేళ్లు అవుతున్న మోటర్లు బిగించక పోవడంతో మట్టి కూరుకుపోయి నీళ్లు రావడం లేదన్నారు. త్వరలోనే జల్జీవన్ మిషన్ అవినీతిపైన పోవటానికి సంసిద్ధ మవుతామన్నారు. సురక్షితమైన మంచినీరు అందించలేని ప్రభుత్వాలు ఓట్లు అడిగే నైతిక అర్హత కూడా లేదన్నారు.జ్వర బాధితులకు అండగా ఉండటంతో పాటు, గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే వరకు సిపిఎం పార్టీ పోరాడుతుందన్నారు.

బకాయి బిల్లులు చెల్లించాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.సింహాచలం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : బకాయి గృహాల బిల్లులు చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. సింహాచలం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని లై గండ పంచాయితీ కె పనస పుట్టు గ్రామ గిరిజనులకు గత ప్రభుత్వ హాయంలో మంజూరైన నివాస గృహాల బిల్లులు నేటికీ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు గృహాల నిర్మాణాలపై అప్పులు చేసి నివాసగృహాలు లింటల్ లెవెల్ వరకు నిర్మించుకున్నారని, మరి కొంతమంది పూర్తిగా నిర్మించుకున్నప్పటికీ కూడా గృహాల బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి బకాయి గృహాల బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో ఆందోళన చేయక తప్పదని ఆయన హెచ్చరించారు. ..

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతం :
మారేడుమిల్లి
సంప్రదించవలసిన నెం :
డి.యర్రయ్యరెడ్డి, జిల్లా బ్యూరో చీఫ్
7989138129

వెలుగులు ఇవ్వని సూర్యఘర్...!

సోలార్ మోడల్ విలేజ్ జాడ ఎక్కడ
ఎస్సీ, ఎస్టీ కాలనీలో కనిపించని ప్లాంట్ ఏర్పాటు
అధికారుల నిర్లక్ష్యం పథకానికి చీకటి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం వెలుగులు పంచడం లేదు. ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో అధికార యంత్రాంగం ముఖ్యంగా విద్యుత్ శాఖ ఘోరంగా విఫలమైందని చెప్పాలి. మండలంలోని నర్సిపురం గ్రామాన్ని సోలార్ మోడల్ విలేజ్ గా గుర్తించినప్పటికీ పనులు మాత్రం నామమాత్రంగా జరుగుతున్నాయి. సోలార్ మోడల్ విలేజ్ కింద శతశాతం లక్ష్యసాధన చేయాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా అవి 20% కూడా పూర్తి కాలేదు. దీని కింద గ్రామం నుంచి కేవలం 20 ముగ్గురు దరఖాస్తు చేసుకోగా ఇందులో 14 మంది వారి వాటా కింద ప్రభుత్వానికి డీడీలు చెల్లించారు. మిగిలిన వారిలో అక్కడక్కడ సోలార్ ప్లేట్ల ఏర్పాటు చేశారు. వాస్తవానికి సోలార్ మోడల్ విలేజ్ కింద శతశాతం పనులు చేసి ప్రతి ఇంటిపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తే కేంద్ర ప్రభుత్వం ఆ గ్రామ అభివృద్ధికి కోటి రూపాయలు నగదును ప్రోత్సాహకంగా ఇవ్వనుంది. ఈ విధంగా గుర్తించిన ఈ గ్రామం ప్లాంట్ నిర్మాణం జరగక నిలిచిపోయింది. ఇదిలా ఉంటే ఎస్సీ, ఎస్టీ కాలనీలో ప్రత్యేకంగా ఆయా ప్రజల అవసరార్థం సౌర విద్యుత్తును ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది ఇందులో భాగంగా ఆయా కాలనీలో ప్రభుత్వానికి సంబంధించి 50 సెంట్లు వరకు స్థలాన్ని చూపిస్తే నేరుగా అక్కడే సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఉత్పత్తి అయిన విద్యుత్తును కాలనీలకు ఉపయోగించుకోవచ్చు. ఈ విధానం కూడా ఎక్కడ అమలు కాలేదు. కదా, కనీసము ప్రయత్నాలు కూడా జరగడం లేదన్నది అక్షర సత్యం. దీని కింద కేవలం ఎం ఆర్ నగరంలో గల ఎస్సీ ఎస్టీ కాలనీలో 30 సెంట్లు స్థలాన్ని నామమాత్రంగా గుర్తించి చేతులు దులుపుకున్నారు. వాస్తవానికి మండలంలోని నర్సిపురం, తాళ్ల బురిడీ, ఎంఆర్ నగరం, చిన్న బండపల్లి ,పెద్ద బండపల్లి, వెంకంపేట ,పంచాయతీ పరిధిలో అత్యధిక శాతం ఎస్సీ ఎస్టీ కాలనీలు ఉన్నాయి. అయినప్పటికీ ఆయా ప్రాంతాల్లో స్థలాన్ని గుర్తించి సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటుకు మాత్రం శ్రీకారం జరగడం లేదు. కేవలం జిల్లా కలెక్టర్ సమావేశాలు నిర్వహించినప్పుడు మొక్కుబడిగా కథలు చెప్పడం తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం ఏ ఒక్క పని కూడా ముందుకు సాగడం లేదు.

3 కేవీతో ప్రయోజనాలు ఎన్నో:

సౌర విద్యుత్ను గృహ అవసరాల కోసం ఉపయోగించుకునే విధానంలో త్రీ కెవి ప్లేట్లు ఎంతో దోహదపడతాయి. తొలుత ఈ పథకం కోసం మూడు విధాలుగా రిజిస్ట్రేషన్ దరఖాస్తు బ్యాంకు నుండి రుణ సదుపాయం పొందాలి అనంతరం ప్రైవేటు డీలర్ల వద్ద నుంచి ఇంటి పై భాగంలో సోలార్ ప్యానల్ బోర్డులను అమర్చుకోవాలి. ఇప్పటి వరకు మండల విషయానికి వస్తే సూర్య ఘర్ పథకం కింద 96 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు సంబంధిత అధికారులు లెక్కలు చెబుతున్నారు. ఇందులో 40 మంది వారి వాటా కింద డబ్బులు చెల్లించగా, 33 వినియోగదారులు వారి ఇంటి పై భాగాన సోలార్ ప్యానల్ బోర్డులను అమర్చుకొని ఉన్నారు. త్రీ కె.వి సోలార్ ప్లేట్ల కోసం లబ్ధిదారుడు వాటా కింద 1,20,000 రూపాయలు చెల్లిస్తే మిగిలినవి ప్రభుత్వం రాయితీ ఇస్తుంది.ఏ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ఏర్పాటు చేసి ఏడాది పూర్తవుతున్న ఎక్కడా కూడా సోలార్ ప్లాంట్లు జరగకపోవడం గమనిస్తుంటే దీనిపై ప్రజలు అవగాహన లేదా ...?లేదా వినియోగదారులను అవగాహన పరచడంలో అధికార యంత్రాంగం విఫలం అయిందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ప్రతి ఇంటిపై 3 కెవి సోలార్ ప్లేట్లను అమర్చుకుంటే వాతావరణ పరిస్థితి బట్టి రోజుకు 10 ఓట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది దీంతో గృహ అవసరాలకు సరిపడా ఏసీలు ఫ్రిజ్లు టీవీ ఫ్యాన్ మిక్సీలు, మోటర్ వంటివి సునాయాసంగా పనిచేస్తాయి అంతేకాక మిగిలిన సౌర విద్యుత్తును మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వమే తిరిగి వినియోగదారులనుంచి నేరుగా కొనుగోలు చేసుకుంటుంది ఇందుకోసం ఒక్కో యూనిట్కు 2.09 పైసల రూపాయిను తిరిగి వినియోగదారుడి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వమే నేరుగా జమ చేస్తుంది. ఇన్ని లాభాలు ఉన్నప్పటికీ సూర్య ఘర్ పథకం పై ప్రజలు ఆసక్తి చూపకపోవడం విచారకరం. మొదట్లో దీనిపై ఎన్నో అనుమానాలు ఉండడం ఇంటిపై ఏర్పాటు చేసిన ప్యానెల్ బోర్డులు ఎప్పటికప్పుడు మరమ్మతులు గురవడం నిర్వహణ సక్రమంగా జరగకపోవడం చెల్లించిన డబ్బులు దుర్వినియోగం అవుతాయి అన్న అనుమానాలు నేపథ్యంలోనే నేటికీ వీటి పై ప్రజలు ఆసక్తి చూపడం లేదన్నది పలువురి వాదన. ప్రస్తుత తరుణంలో విద్యుత్తు వాడకాలను తగ్గించి సౌర విద్యుత్ను ఉపయోగించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ప్రసారం చేస్తున్న అవి ప్రజలకు మాత్రం చేరడం లేదు.

ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నాం : ఏఈ

పథకం గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళుతున్నాము, ముఖ్యంగా పంచాయతీ స్థాయిలో ఉన్న సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చని,నమోదు కేంద్రాలు ఉన్నాయని అక్కడే సూర్య ఘర్ పథకం గురించి దరఖాస్తు చేసుకోవచ్చని విద్యుత్ శాఖ ఏయ్ పి రామారావు తెలిపారు. ప్రారంభంలో చిన్నచిన్న సమస్యలు ఉన్న మాట వాస్తవమేనని వాటన్నింటినీ ప్రభుత్వం నివృత్తి చేసిందని అన్నారు ఇప్పటివరకు మండలంలో 96 మంది దరఖాస్తు చేసుకున్నారని ఇందులో 50శాతానికి పైగా ప్లాంట్లు ఏర్పాటు జరిగిందని అత్యధికంగా నర్సిపురం పంచాయతీలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు అయింది అన్నారు. ఈ పనులను కూడా గత ఎంపీడీవో రూపేష్ చూసి ఆనందం వ్యక్తం చేశారని వివరించారు.

హెచ్చరిక బోర్డు ఉండివుంటే
ఆ ఇద్దరు మృతిచెందేవారు కారు...!

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని పులిగుమ్మి గ్రామంవద్ద సాకిగెడ్డ గుమ్మిలో స్నానానికిదిగి ఇద్దరు ఇంటర్ విద్యార్థులు ఈనెల 19న (సోమవారం) మృతిచెందిన సంగతి తెలిసిందే. పులిగుమ్మిగ్రామంలో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు కృష్ణాజిల్లా నూజివీడునుండి ఐదుగురు స్నేహితులు మూడురోజులముందుగా పులిగుమ్మి గ్రామానికి వచ్చారు. ఈ ఐదుగురు స్నేహితులు కలిసి గ్రామానికి సమీపంలోగల కాకిగెడ్డలోస్నానానికి దిగగా ఇద్దరు ఇంటర్ చదివిన విద్యార్థులు బొత్స ఈశ్వరరావు(16), నాగిరెడ్డి సాయి(16) గెడ్డలోని గుంటలో నీరుతాగి ఈతరాక భయంతోనే కొద్దిసెకన్ల వ్యవధిలో మృతి చెందారు. వాస్తవాలు గమనిస్తే పులిగుమ్మి గ్రామానికి ఆనుకుని ఉన్న ఈ గెడ్డలో పిల్లలు, పెద్దలు ఇక్కడ నిత్యం స్నానాలు చేస్తారని గ్రామస్తులు తెలిపారు. ఇక్కడ ఒకే దగ్గరే 15 నుండి 20 అడుగుల లోతు వద్ద పెద్దగుమ్మి ఉండి నీరునిలువ ఉంటుంది. ఎత్తున గల రాయి నుండి పిల్లలు నీటిలోకి గెంతి స్నానాలు చేస్తుంటారు. లోతు తెలిసిన వారికి, ఈత వచ్చిన వారికి ఇక్కడ ప్రమాదం జరగకపోవచ్చునేమో గాని కొత్తవారు మాత్రం ఖచ్చితంగా ప్రమాదానికి గురవ్వడానికి ఎక్కువ అవకాశాలు స్పష్టంగా కనిపించాయి. నీరు ఇక్కడనుండి ప్రవహించదు కనుక నీటిలో స్నానానికి దిగే వారిని లోపలికి లాగుతుంది తప్ప బయటకు తోసేమార్గం లేదన్నది స్పష్టంగా తెలుస్తుంది. ఇక్కడ హెచ్చరిక బోర్డులు ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని స్పష్టంగా తెలుస్తుంది. ఏదేమైనా ఇటువంటి ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయ డంలో అధికార యంత్రాం గం దృష్టి సారించాలని ప్రజలు తెలియజేస్తున్నారు. నీటిలోరాళ్లు ఉన్నచోట, నీటికీ దగ్గరలో రాళు ఉన్నచోట, రాళ్లలో నీరు ప్రవహించేచోట, వంతెనల వద్ద, గెడ్డలు ప్రవహించే చోట పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు హెచ్చరిక పోటీలు కచ్చితంగా ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రమాదం జరిగి ఇద్దరు మృతి చెందిన సాకిగెడ్డవద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రజాసమస్యలు పరిష్కారమే ఎజెండాగా
ప్రజా దర్బార్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర -సీతానగరం: ప్రజాసమస్యలు పరిష్కరించడమే ఎజెండాగా చేసుకొని ప్రదా దర్బారు నిర్వహిస్తున్నట్లు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.

ఘనంగా శ్రీ అభయాంజనేయ ఆలయ ప్రతిష్ట మహోత్సవం



విశాలాంధ్ర -కురుపాం: మండలంలోని బియ్యాలవలస పంచాయతీ మూలిగూడ జంక్షన్ లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ ఆలయ ప్రతిష్టా కార్యక్రమంను వేదపండితులు శ్రీ కోదండ రామశర్మ ఆధ్వర్యంలో 19, 20, 21తేదీ లలో ఘనంగా నిర్వహించారు. 22 గురువారం హనుమ జయంతి సందర్భంగా సీతారాముల కళ్యాణం ,మహా అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ధర్మకర్త బిడ్డిక గంగరాజు ,తెలిపారు విశ్రాంత ఉపాద్యాయులు వేదపండితులు క్రిష్ణమూర్తి ,మోహనరావు ల పర్యవేక్షణలో మూడు రోజుల పూజా కార్యక్రమాలు, హెూమం చేపట్టారు. ప్రతిష్టానంతరం పరిశర గ్రామాల్లో ప్రజలు అభయాంజనేయ స్వామి ని దర్శించుకున్నారు.. దురిబిలి చిన్నారులతో ఏర్పాటు చేసిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది.. ఈ కార్యక్రమంలో బియ్యాలవలస సర్పంచ్ పువ్వుల అజారి ,మాజీ సర్పంచులు , పత్తి , పువ్వుల సింగన్నీ ,దురిబిలి యువత పాల్గొన్నారు.

రేషన్ వాహనాల రద్దు నిర్ణయం సరికాదు

విశాలాంధ్ర-జీకే వీధి : ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎం డి యు ఆపరేటర్ల వ్యవస్థను రద్దు నిర్ణయం తో రాష్ట్రవ్యాప్తంగా 18,500 మంది ఆపరేటర్లు, హెల్పర్స్ జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఉంది, కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఎండియు ఆపరేటర్ల కుటుంబాలు నడి రోడ్డున పడ్డాయని గూడెం కొత్త వీధి వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో రేషన్ పంపిణీలో మళ్లీ కష్టాలు మొదలైనట్లేనని ఆయన అన్నారు. రేషన్ బియ్యం కోసం ఐదు నుండి ఎనిమిది కిలోమీటర్లు కాలినడకని నడిచి డిపో కి వెళ్లి గిరిజనులు రేషన్ తీసుకుని పరిస్థితి,దీంతో కొద్దిమంది గిరిజనులు రేషన్ తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇంటి వద్దకే రేషన్ వాహనాల ద్వారా రేషన్ తీసుకునే వారన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాన్ని ఎండిఓ ఆపరేటర్లు వ్యవస్థను రద్దు చేయడం సరి కాదని ఎండియు ఆపరేటర్ల వ్యవస్థను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

అందరి సహకారం వల్లే అవార్డుకు ఎంపిక

జీవవైవిధ్య పరిరక్షణకై చేసిన కృషికి గుర్తింపుగా " జీవవైవిధ్య రక్షక్ అవార్డు"
అవార్డు కు ఎంపికైన గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి వెంకట సత్యనారాయణ

విశాలాంధ్ర-చింతపల్లి: ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రదానం చేసే 'జీవ వైవిధ్య రక్షక్' అవార్డుకు గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ (జి వి ఎస్ ఎస్) కార్యదర్శి నెల్లూరి వెంకట సత్యనారాయణ ఎంపిక అయ్యారు. అల్లూరి జిల్లా మన్య ప్రాంతంలో జీవవైవిధ్య పరిరక్షణ కోసం చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆయనను ఈ అవార్డు వరించింది. ఈ నెల 22 న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగనున్న ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన స్వీకరించనున్నారు. గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులైన ఎన్.వి సత్యనారాయణ గత 20 ఏళ్లుగా చింతపల్లి, గూడెం కొత్త వీధి, కొయ్యూరు మండలాల గిరి గ్రామాల్లో జీవ వైవిధ్య పరిరక్షణ, గిరిజనుల జీవనోపాధి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ విశేషంగా కృషి చేస్తున్నారు. గిరిజన రైతులను సహజ, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అనుసరించేందుకు శిక్షణలు, ఆర్థిక సహాయం, వివిధ రకాల ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా జీవ వైవిధ్య పరిరక్షణకు కృషి చేశారు. అదేవిధంగా నాబార్డు, మాతోట పథకం ద్వారా వంద లాది ఎకరాల్లో మామిడి, లిచ్చీ, సపోటా తోటల పెంపకానికి విశేష కృషి చేశారు. అంతర పంటల ద్వారా జీవ పరిసరాల సమతుల్యత సాధనకు కృషి చేశారు. ఉపాధి హామీ, అటవీ శాఖ పథకాల సాయంతో నీరు, నేల పరిరక్షణకు పాటుపడ్డారు. జీవవైవిధ్య పరిరక్షణలో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన విద్యార్థుల కోసం వ్యాసరచన, డిబేట్ పోటీలు, ఆడియో విజువల్ ప్రదర్శనలు నిర్వహించారు. అదే క్రమంలో బ్రిడ్జ్ కోర్స్ సెంటర్స్ ఏర్పాటు చేశారు. మాతోట, ఆంధ్ర కశ్మీర్, మాన్యతోరణ వంటి గిరిజన రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి, వారికి సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేసేందుకు మార్గదర్శనం అందించడం ద్వారా సత్ఫలితాలు సాధించేందుకు సహకరించారు. గిరిజన సహకార సంస్థకు కాఫీ సరఫరా విషయంలో వేలాది ఎక రాల్లో సేంద్రియ ధ్రువీకరణ చేపడుతూ జిసిసి కాఫీకి విశిష్టమైన బ్రాండింగ్‌ను కల్పించారు. ఆంధ్రప్రదేశ్ బయో డైవర్సిటీ బోర్డు తనను 'జీవవైవిధ్య రక్షక్' అవార్డుకు ఎంపిక చేయడంపై గిరిజన వికాస్ సంస్థ కార్యదర్శి సత్యనారాయణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఈ గుర్తింపు తమ సంస్థ పరిధిలో గిరిజనుల జీవనోపాధి, జీవవైవిధ్య రక్షణ కోసం పాటు పడుతున్న ప్రతి ఒక్కరికి లభించిన గౌరవంగా భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. అందరి సహకారం వల్లనే తనను ఈ అవార్డుకు ఎంపిక చేశారని, తమ సంస్థ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ గౌరవం దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర -చింతూరు: చింతూరు మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహాని కి బుధవారం కాంగ్రెస్ కార్యకర్తలు పూలహారాలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవల్ని కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్ ఆలీ, నాయకులు జవహర్, బొక్కిలి నాగేశ్వరరావు, అక్బర్, బొక్కిలి ప్రసాద్, నరేష్, కన్నారావు, కృష్ణ, భూషణం, తదితరులు పాల్గొన్నారు.

మిర్తివలస 1 అంగన్వాడి కేంద్రాన్ని పీడీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-బలిజిపేట: బుధ వారం మిర్తివలస 1 అంగన్వాడి కేంద్రాన్ని ఆ ప్రాజెక్టు డైరెక్టర్ వారు టి కనకదుర్గ అకస్మాకంగా అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలతో పాటల పాడించి ఆనందం వ్యక్తం చేశారు. కిషోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు లింగ వివక్షత గురించి బాల్య వివాహాల గురించి అక్రమ రవాణా గురించి హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి ఈరోజు కిశోర బాలికలంతా అవగాహన కల్పించారు. సీడీపీఓ ఎస్.సులేఖ, సూపర్‌వైజర్ బి.పద్మావతి, రామలక్ష్మి, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

శ్రీ పంచముఖ ఆంనేయస్వామి వారీ తృతీయ వార్షికోత్సవం



విశాలాంధ్ర -జిమాదుగుల: మండల కేంద్రంలో గల గాంధీ నగర్ నందు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి మందిరంలో శ్రీ హనుమ సేవాఆశ్రమం మూడవ వార్షికోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయినట్లు సాయిరాం స్వామి తెలిపారు. ఈ సందర్భంగా సాయిరాం స్వామి మాట్లాడుతూ 1-6-2022న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం నిర్మించడం జరిగిందని, ఈ సందర్భంగా తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 22వ తేదీ గురువారం నుండి తేదీ 25 ఆదివారం వరకు తృతీయ వార్షికోత్సవ సంబరాలను నిర్వహిస్తామని 22 వ తేదీ గురువారం ఉదయం 5 గంటలకు స్వామివారికి జల, క్షీర ,పంచామృత అభిషేకము తదుపరి నవగ్రహ పూజలు, మరియు సకల కార్య సిద్ధికి సుదర్శన హెూమము నిర్వహిస్తామని, సాయంత్రం 6 గంటలకు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి భజన మండలి జిమాడుగుల వారిచే శ్రీ హనుమ రామ భజన నిర్వహించడం జరుగుతుందని, 23 శుక్రవారం ఉదయం 9 గంటలకు చేపల్లి మరియు గొడుగుమామిడి మాతృమూర్తి భజన మండలి వారిచే భక్తి గాన సుధా భజన ,ఉదయం 11 గంటలకు గేమ్మెల భజన బృందము జిమాడుగుల వారిచే శ్రీ హనుమాన్ శృతిలయ భజన జరుపబడునని, సాయంత్రం 6 గంటలకు శ్రీ దొంతులమ్మ భజన సేవా సంఘం తాజంగి చింతపల్లి వారిచే శ్రీ హనుమ గానామృత భజన, తేదీ 24 శనివారం ఉదయం 9 గంటలకు శ్రీ మాతృదేవత భజన బృందం, సొలభం కాలనీ జిమాడుగుల వారిచే శ్రీరామనామ సంకీర్తన భజన, ఉదయం 11 గంటలకు వంతల భజన సేవా సంఘం జిమాడుగుల వారిచే శ్రీ సీతారామ హనుమ భజన పాటలు, సాయంత్రం 6 గంటలకు శ్రీ వీర వెంకటేశ్వర స్వామి భజన మండలి సొలభం జిమాడుగుల వారిచే సర్వదేవత రాగసుధ భజన, 25వ తేదీన స్వామివారి అన్న ప్రసాద వితరణ జరుగునని ఈ యొక్క కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాల్ని విజయవంతం చేయాలన్నారు.

నాటు సారా పట్టివేత

విశాలాంధ్ర-వీరఘట్టం: మండలంలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద మంగళవారం వేకువ జామున ఆలమండ నుండి అక్రమంగా కారులో తరలిస్తున్న 160 లీటర్ల నాటు సారాను ఎక్సైజ్ సీఐ కె సూర్య కుమారి పట్టుకున్నట్లు తెలిపారు.కారుతోపాటు సారాను సీజ్ చేశారు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

1385 రోజులు పూర్తిచేసుకున్న అమ్మ అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాప్రభుత్వాసుపత్రి ఆవరణలో రోగులకు, రోగులబంధువులైన పేదలకు పట్టెడన్నంపెట్టేందుకు శ్రీకారం చుట్టిన జిల్లెల్లమూడి అమ్మ సేవాసమితి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం బుధవారంతో 1385 రోజులు పూర్తిచేసుకున్నామని సంస్థ అధ్యక్షులు గంటేడ సోమేశ్వరరావు, కార్యదర్శి చిన్నంనాయుడులు తెలిపారు. అమ్మ సేవాసమితి సభ్యులతోపాటు దాతల సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిరాటకముగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.విశ్వజనని జిల్లెల్లమూడిఅమ్మ దివ్యఆశీస్సులతో, దివ్య సంకల్పంతోపాటు నిర్విఘ్నంగా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. చాలామంది పుట్టినరోజు, వివాహ దినోత్సవం, పెళ్లిరోజు తదితర ప్రత్యేక రోజుల సందర్భంగా అమ్మఅన్నప్రసాద కార్యక్రమానికి చేయూతనిస్తూ ఆసుపత్రిలో నిర్వహించడానికి ముందుకు వస్తున్నట్లు తెలిపారు. బుధవారంనాడు బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్న గంటేడ శైలజ జన్మదినం సందర్భంగా కుటుంబసభ్యులు లంక రమేష్, లంక బాలచందర్, లంక మోనిషాశ్రీ, జి సోమేశ్వరరావులు అందించిన సహకారంతో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నీకున్నది తృప్తిగాని ఇతరులకు ఆదరంగా పెట్టుకో అన్న అమ్మ ఆశయాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులతో పాటు సభ్యులు బడే శ్రీరాములు, బల్ల అడవినాయుడు, శ్రీరామ్మూర్తి నాయుడు, దాలినాయుడు, శీలంకి త్రినాధరావు, చిన్నమునాయుడు, అప్పలరాజు, సర్వేశ్వరరావు, సత్యనారాయణ, గణపతిరావు, గౌరినాయుడు, పైడిరాజు, జగన్నాథం నాయుడు, త్రినాధరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర మాసోత్సవంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయండి

ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు సూచించిన ఎంపీడీవో శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చింతపల్లి: యోగా అలవాటు చేసుకోవడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండడమే గాక ఆరోగ్యము మెరుగు పడే అవకాశాలు ఉంటాయని ఎంపీడీవో యుఎస్‌వి శ్రీనివాసరావు అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెలరోజుల ముందుగానే యోగాంధ్ర దినోత్సవం పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా మాసోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో మండలంలోని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్ పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మే 21 నుండి జూన్ 21 వరకు రాష్ట్రంలోని రెండు కోట్ల మందిని కార్యక్రమంలో భాగస్వాములయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహణకు ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ క్యాంపెయిన్లో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు మండలంలో ఏదో ఒకచోట ప్రతిరోజు నిర్వహించాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిల ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. మే నెల 21 నుంచి 27 వరకూ ట్రైనింగ్ అండ్ ట్రైనర్స్ శిక్షణ, 28 నుంచి జూన్ 3 వరకూ మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ, జూన్ 4 నుంచి 16 వరకూ గ్రామ, వార్డు స్థాయిల్లో శిక్షణ, యోగ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు మండల స్థాయిలో ఎం.పి.డి.ఓ. చైర్మన్ గా ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని,. అదేవిధంగా గ్రామ, పంచాయతి స్థాయిలలో పంచాయతి కార్యదర్శి చైర్మన్ గా మరొక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు అందరు హాజరయ్యారు.

జంఝావతి సాధన సమితి కార్యవర్గం ఏర్పాటు



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జంఝావతి సాధన సమితి కార్యవర్గం ఏర్పాటు చేశారు. బుధవారం పార్వతీపురం పట్టణంలోని ఏపీ ఎన్జీవో హోం లో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ డి.పారి నాయుడు, అధ్యక్షులుగా చుక్క భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా పల్లి రాజగోపాల్ నాయుడు, ఉపాధ్యక్షులుగా ఈర్ల సంజీవ నాయుడు, చుక్క చంద్రరావు, కొల్లి సింహాచలం, మాన్యం రామకృష్ణ, మంత్రపూడి వెంకటరమణలు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా డాక్టర్ మంచి పల్లి శ్రీరాములు, సవరపు రామారావు, పాలక రంజిత్ కుమార్, ఇవి నాయుడు, కార్యదర్శులు గా సిగడం భాస్కరరావు, తీళ్ళ గౌరీ శంకరరావు, నెల్లి లక్ష్మనాయుడు, అట్టాడ రవికుమార్‌లు, ప్రచార కమిటీ కన్వీనర్లుగా వి.శ్రీహరి, మేడిశెట్టి రామచంద్రా రావు, వలిరెడ్డి కృష్ణ, రాజాన చిన్నం నాయుడు, బలగ శంకరరావు, వావిలపల్లి విశ్వనాథం లు, కార్యాచరణ కన్వీనర్ గా మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు, కో కన్వీనర్ గా జాగారపు ఈశ్వర ప్రసాద్, గవిరెడ్డి రఘు సత్య సింహా చక్రవర్తి, వంగల దాలినాయుడు లు, చీఫ్ అడ్వైజర్లుగా పివికే మణికుమార్, జగన్నాథ ప్రసాద్ రాయగురు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన జంఝావతి సాధన సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటుతనానికి, వలసలు పెరగడానికి జంఝావతి ప్రాజెక్టు పూర్తి కాకపోవడమే అన్నారు. జంఝావతి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి ఖాయమన్నారు. రాష్ట్రంలో ఒడిస్సాలో కేంద్రంలో అను కూల ప్రభుత్వాలు ఉండటంతో జంఝావతి సమస్య తీరుతుందన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్ట్ సాధన కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో కార్యాచరణ రూపొందించి ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు, పలువురు రైతులు, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన పెద్దలు దేవుపల్లి సీతారాం పట్నాయక్, బొమ్మను పార్వతీశం, జి.జగన్నాథం నాయుడు, బి. నారాయణమూర్తి, బి. రాజారావు, రెడ్డి అప్పలనాయుడు, జి. అప్పలరాజు, తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జంఝావతి సాధన సమితి ఏర్పాటు

అధ్యక్షులుగా భాస్కరరావు, గౌరవాధ్యక్షులుగా డా. పారినాయుడు
ప్రధాన కార్యదర్శిగా పల్లి రాజగోపాల్ నాయుడు



విశాలాంధ్ర-బెలగాం: దశాబ్దాలుగా రైతులను ఊరిస్తున్న జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు సాధన కోసం బుధవారం పార్వతీపురం బెలగాంలోని ఎపి ఎన్జీవో హెూంలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జంఝావతి సాధన సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ డి.పారినాయుడు, అధ్యక్షులుగా చుక్క భాస్కర రావు, ప్రధాన కార్యదర్శిగా పల్లి రాజగోపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు గా ఈర్ల సంజీవ నాయుడు, చుక్క చంద్రరావు, కొల్లి సింహాచలం, మాన్యం రామకృష్ణ, మంత్రపూడి వెంకట రమణ లు, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా డాక్టర్ మంచి పల్లి శ్రీరాములు, సవరపు రామారావు, పాలక రంజిత్ కుమార్, ఈవి నాయుడు లు, కార్యదర్శులుగా సిగడం భాస్కరరావు, తీళ్ళ గౌరీశంకరరావు, నెల్లి లక్ష్మనాయుడు, అట్టాడ రవికుమార్ లు, ప్రచార కమిటీ కన్వీనర్లుగా వి. శ్రీహరి, మేడిశెట్టి రామచంద్రరావు, వలిరెడ్డి కృష్ణ, రాజాన చిన్నం నాయుడు, బలగ శంకరరావు, వావిలపల్లి విశ్వనాథం లు, కార్యాచరణ కన్వీనర్ గా మరిశర్ల మాలతీ కృష్ణమూర్తినాయుడు, కో కన్వీనర్లుగా జాగారపు ఈశ్వరప్రసాద్, గవిరెడ్డి రఘు సత్యసింహ చక్రవర్తి, వంగల దాలినాయుడు లు, చీఫ్ అడ్వైజర్లుగా పివికె మణికుమార్, జగన్నాథ ప్రసాద్ రాయగురు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన జంఝావతి సాధన సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటు తనానికి, వలసలు పెరగడానికి జంఝావతి ప్రాజెక్టు పూర్తి కాకపోవడమేనని, జంఝావతి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి ఖాయమన్నారు. రాష్ట్రంలో ఒడిస్సాలో కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉండటంతో జంఝావతి సమస్య తీరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్ట్ సాధన కోసం కృషి చేస్తామని, త్వరలో కార్యాచరణ రూపొందించి ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు, పలువురు రైతులు, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన పెద్దలు దేవుపల్లి సీతారాం పట్నాయక్, బొమ్మను పార్వతీశం, జి. జగన్నాథం నాయుడు, బి. నారాయణమూర్తి, బి. రాజారావు, రెడ్డి అప్పలనాయుడు, జి. అప్పలరాజు, తవిటినాయుడు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
గురువారం 22, మే 2025

సింధూర్ ఆపరేషన్ విజయవంతం ర్యాలీ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : తిరంగా ర్యాలీ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని స్థానిక ఎంపీడీవో ప్రేమ్‌సాగర్ అన్నారు. మండల కేంద్రంలోని మండల బిజెపి నాయకులతో ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం సింధూర్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలతో ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముజీబ్, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఎనర్జీఎస్ సిబ్బంది, బిజెపి మండల అధ్యక్షుడు కామేశ్వరరావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ప్రశాంతంగా ముగిసిన శ్రీశ్యామలాంబ అమ్మవారి సిరిమానోత్సవం

పార్వతీపురంఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర-సాలూరు/పార్వతీపురం: పటిష్టమైన ప్రణాళికతో ఐదుజిల్లాల నుండి తెప్పించి ఏర్పాటుచేసిన పోలీస్ బందోబస్తుతో సాలూరు శ్రీశ్యామలాంబ అమ్మవారి సిరిమానోత్సవం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిసిందని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి తెలిపారు.జిల్లా పోలీసుశాఖకు సహకరించిన యావన్మంది ప్రజానీకానికి, భక్తులకు ఇతర జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించడానికి జిల్లాకి విచ్చేసిన పోలీస్ అధికారులకు,సిబ్బందికి, ఇతర శాఖల అధికారులకు,పాత్రికేయులు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లాఎస్పీ మాధవ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి నుండి బుధవారం తెల్లవారుజామువరకు సిరిమానోత్సవం కన్నుల పండుగగా ముగిసిందని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 900 మంది పోలీసులతో జిల్లా పోలీసుశాఖ ప్రణాళికతో చేపట్టిన పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు సత్ఫలితాలిచ్చాయన్నారు. సిరిమాను ఉత్సవంలో దగ్గరుండిముగింపువరకు బందోబస్తు ఏర్పాట్లును స్వయంగా జిల్లా ఎస్పీ పర్యవేక్షించడం గమనార్హం. సిరిమానోత్సవం ముగిసిన తరువాత భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రధానకూడళ్ళలో బ్యారికేడ్లు ను ఒక క్రమపద్ధతిలో తొలగించి, వారు అన్ని మార్గాలలో వెళ్ళేందుకు ఏర్పాట్లు చేశారు. పోలీసుశాఖ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పోలీసు సేవాదళ్ దివ్యాంగులు, వృద్ధులు, గర్భిణిలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండాకు విశేషమైన సేవలందించి, ప్రజల మన్ననలు పొందినట్లు తెలిపారు. సిరిమానోత్సవం అనంతరం సిబ్బంది విధులనుండి వెంటనే వెళ్ళిపోకుండా తమకు కేటాయించిన స్థానవద్దనేవుండి ట్రాఫిక్ నియంత్రణ పోలీసుశాఖ చేపట్టడం కూడా సత్ఫలితాలిచ్చింది.సిరిమానోత్సవం సజావుగా, ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు ప్రజలు భక్తులతో పాటు అన్ని శాఖల అధికారులు సహకారాన్ని అందించారని అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. అమ్మవారి పండుగలో దొంగతనాలుకు ఆస్కారం లేకుండా జరగకుండా భక్తులను పోలీసుకంట్రోల్ రూంనుండి సిసి కెమెరాలను పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు సంబంధిత పోలీసు అధికారులను అప్రమత్తం చేయడం, మఫ్టీలో పోలీసులు(క్రైమ్ పార్టీ) పహారా కాయడం, అనుమానితుల వ్రేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి పరికరాలతో చెక్ చేసి, వారు పాత నేరస్థులా? కాదా? అన్నవిషయం నిర్ధారణ కావడంతో దొంగతనాలు నిలవరించడం జరిగిందన్నారు. అన్ని ముఖ్య కూడళ్ళులో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయడంతో సిసి ఫుటేజులను కమాండ్ కంట్రోల్ నుండే జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు. సిసి కెమెరాల ఫుటేజులు పరిశీలించి, రద్దీని బట్టి, మార్గాలను మళ్ళించడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తోపులాటలకు ఆస్కారం లేకుండా భక్తులు అమ్మవారిని సురక్షితమైన, సులభమైన దర్శనం చేసుకొనే విధంగా చేపట్టిన బందోబస్తు చర్యలు సఫలీకృతం అయ్యాయని, గుడి లోపల, క్యులైన్ల వద్ద, ప్రసాదం కౌంటర్ల వద్ద ,ముఖ్యకూడల్లవద్ద ఏర్పాటుచేసి పోలీస్ సిబ్బంది బాగా పని చేశారన్నారు. శ్యామలాంబ అమ్మవారి సిరిమానోత్సవం 1974 తరువాత ఈసంవత్సరమే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రధానఆలయాన్ని చేరుకోవడంతో యావన్మంది ప్రజానీకం హర్షాన్ని వ్యక్తంచేస్తూ, ఈఘనతకు కారకులైన జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ శాఖను ప్రజలు ,భక్తులు అభినందించారు. సాలూరు శ్రీశ్యామలాంబ పండగ విజయవంతంగా జరిగినందుకు జిల్లా పోలీస్ యంత్రాంగానికి, ఇతర జిల్లాల పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ట్రాఫిక్ అస్తవ్యస్తం గంటల కొలదీ నిరీక్షణ

విశాలాంధ్ర-సాలూరు: పట్టణంలో శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండుగ సందర్భంగా బుధవారం అన్ని వీధులలో రోడ్లు వాహనాల రాకపోకలు జనంతో కిక్కిరిసిపోయాయి. ఒకవీధి నుండి ఇంకొక వీధికి ఉన్న కాస్త దూరాన్ని కూడా చేరుకోవడానికి గంటల కొలది ట్రాఫిక్ లో నిరీక్షించాల్సిన పరిస్థితి దాపురించింది.సాధారణ రోజుల్లోనే ఇరుకు రోడ్ల వలన ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉండే సాలూరు లో పండుగ పూట వాహన రాకపోకల రద్దీ వలన గంటలపాటు ట్రాఫిక్ లో చిక్కుకున్న పరిస్థితి తలెత్తింది.బుధవారం అనుపోత్సవానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావడంతో పట్టణంలో వీధులన్నీ ప్రజలతో కిక్కిరిసిపోయాయి. దీనికితోడు పట్టణంలోకి కార్లు,ఆటోల రాకపోకలకు వెసులుబాటు కల్పించడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది.ద్విచక్రవాహనాలను విడిచి నడిచి వెళ్లేందుకు కూడా జనం అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది.మంగళవారం వరకు విధులలో ఉన్న పోలీసులు బుధవారం ఆ స్థాయిలో కానరాకపోవడంతో ట్రాఫిక్ సమస్య మరింత అధికమయింది. ఇదే తరుణంలో మధ్యాహ్నం వర్షం కురవడంతో వేలాదిమంది వర్షంలో తడుస్తూ ట్రాఫిక్ లో చిక్కుకొన్నారు.సాలూరు నుండి కొట్టక్కి బ్రిడ్జి వరకు ట్రాఫిక్ రద్దీ కొనసాగింది.

యూత్ కి వాలీబాల్ కిట్టు పంపిణీ చేసిన పారా లీగల్ వాలంటీర్స్

విశాలాంధ్ర-దేవీపట్నం: అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండలం,ఇందుకూరు గ్రామపంచాయతీ అయిన ఇందుకూరు గ్రామంలోని యువతీ యువకులు చదువుతో పాటు ఆటా,పాటల్లో రాణించాలని లయ సంస్థ వ్యవస్థాపకులు దానిమిక్, నవీజా ల జ్ఞాపకార్థం వాలీబాల్ కిట్ పంపిణీ చేసామని రంపచోడవరం మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్,కో కన్వీనర్ యలగాడ నాగేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా కొండ దొరల సంఘం జిల్లా నాయకులు దూసరి హరిబాబు మాట్లాడుతూ...యువత అసాంఘిక కార్యక్రమాల వైపు మరలకుండా యువతకు క్రీడా సామగ్రి ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి కావున మండల,జిల్లా,రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి మండలానికి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,పారా లీగల్ వాలంటీర్, కన్వీనర్ తెల్లం శేఖర్ మాట్లా డుతూ... క్రీడాకారులు ఆడు కునేందుకు గ్రామ గ్రామాన క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి,క్రీడా సామాగ్రి ఇచ్చి ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.క్రీడారంగంలో కూడా ఆదివాసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో రంపచోడవరం మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్,కో కన్వీనర్ కారం రామన్న దొర,సిద్ధ బత్తుల రవి,కానూరు సత్యనారాయణ,యలగాడ నాగ కోటప్ప,మేక భాను,దూసరి రమేష్,మూలపర్తి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక కోర్సులపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని 35 గ్రామ పంచాయతీల కార్యదర్శిలకు పార్వతీపురం డివిజన్ పంచాయతీ అధికారి నాగభూషణరావు సమావేశం నిర్వహించి ఐ గాట్ కర్మయోగి వీడియో కాన్ఫరెన్స్ పాల్గొని అందరు కార్యదర్శులు కర్మయోగి పోర్టల్‌లో లాగిన్ అయి సాంకేతిక కోర్సులు పూర్తిచేయాలన్నారు. ఈకార్యక్రమ ఆవశ్యకతను వివరించి అన్ని పంచాయ తీల కార్యదర్శులు దీనిని పూర్తి చేయాలని తెలిపారు.పంచాయతీలో నిర్వహించే పలు కార్యక్రమాలను పై అవగాహన కల్పించి, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సకాలంలో అప్లోడ్ పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ఈకార్యక్రమంతో పాటు యోగాంధ్ర కార్యక్రమం జూన్ 21న జరుగుతుందని దానికి సంబంధించి చేయాల్సిన కార్యక్రమం గూర్చి వివరించారు. ముందుగా పంచాయతీల్లో కమిటీలు వేసుకుని యోగ టీచర్లను గుర్తించి తెలియచేయాలని ఆదేశించారు. డివిజనల్ పంచాయతీ అధికారి స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో ఇంటి పన్నులలో వున్నా తేడాలను గుర్తించి వాటిని సవరించాల న్నారు. ప్రతి ఇంటి యజమాని యొక్క ఆధార్ నెంబర్లు సేకరించి అప్డేట్ చేయాలనీ, ఇంటి పన్నులను ఇకపై ఆన్లైన్ లోనే కలెక్ట్ చేయాలని తెలియచేసారు. డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ పలు సూచనలు తెలియజేసి సకాలంలో పంచాయతీ కార్యదర్శులు పూర్తి చేయాలన్నారు. రోజంతా కార్యక్రమాన్ని నిర్వహించారు.

హుండీల ద్వారా అమ్మవారి ఆదాయం 7లక్షలు

విశాలాంధ్ర-దేవీపట్నం: అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, గొందూరు గ్రామంలో వేంచేసియున్న మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు, సమక్షంలో శ్రీ అమ్మవారి హుండీ లను తెరిచి లెక్కించగా 10 నెలల 6 రోజులకు గాను రూ.6,42,563/- లు వచ్చినవి. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం దేవ దాయ ధర్మ దాయ శాఖ ఇన్స్పెక్టర్ ట్రి. ప్రసాద్, వంగలపూడి ఇండియన్ బ్యాంక్ మేనేజర్ సర్కార్ , పోలీస్ సిబ్బంది, వంగల పూడి ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, జనసేన దేవీపట్నం మండలం ప్రెసిడెంట్ శ్రీ చారపు వెంకట రాయుడు , కలుం శ్రీనివాస్ దొర, రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవం ర్యాలీ

విశాలాంధ్ర-జి కె వీధి : కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భం గా మే 21 నుండి మండలంలో మొదటి రోజున యోగా చేయడం, ఎంపీడీవో ఆఫీసు నుండి కూటమి నాయకులు,సచివాలయం, మెడకల్,మండల ఆఫీస్ సిబ్బంది తో మొదటిసారిగా యోగ ర్యాలీ ప్రారంభించడం జరిగిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 21 నుండి జూన్ 21 వరకు యోగ కార్యక్రమాలు మండలంలో అన్ని పంచాయతీల్లో ఉన్నాయన్నారు. సెక్రెటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆర్ డబ్ల్యు జె ఈ కళ్యాణ్ తో రివ్యూ సమావేశంలో కలెక్టర్ జరిపిన వీసీ ద్వారా రివ్యూ సమీక్ష జరిపించడం జరిగిందన్నారు. జల జీవన్ మిషన్ క్రింద హర్గర్జన్ గ్రామం ఎంపిక చేయమని కలెక్టర్ సూచించడం జరిగిందన్నారు. మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజులు యోగా కార్యక్రమాలు ఉన్నాయని తెలియజేయడం జరిగిందిని ఆయన అన్నారు. ఎస్ డబ్ల్యూపిసి షెడ్లు లన్ని అమల్లోకి తీసుకురావాలని మరింత మెరుగుపరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన పార్టీ మండల నేత గొర్లె వీర వెంకట్, టిడిపి మండల అధ్యక్షుడు మొక్కల రమేష్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మెడికల,ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్రను విజయవంతం చేయాండి

విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలంలోని యోగాంధ్రను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎస్. డేవిడ్‌రాజు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 11వ అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకోని ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు ప్రతి పంచాయతీలో విధిగా యోగాంధ్రను చేపట్టాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అందరు అధికారులు , రాజకీయ నాయకులు, వివిధ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

మూలకు చేరిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటం

విశాలాంధ్ర-కొమరాడ : వర్ధంతి జయంతి సందర్భంగా పలువుర ప్రముఖులు స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు ఆ రెండు రోజులు మాత్రమే విలువ ఉంటుంది తప్ప తర్వాత అవి ఎలాగా పోయినా పట్టించుకునే వారే కరువయ్యారు ఈ ఘటన నిదర్శనం. కొమరాడ మండల తహసిల్దార్ కార్యాలయంలో మూలకు చేరిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో ఒక గదిలో అంబేద్కర్ చిత్రపటం మూలకు చేరడంపై పలువురు వివిధ పనులు కోసం వచ్చిన ప్రజలు అంబేద్కర్ కు కనీసం వీలు ఇవ్వకపోగా ఇలా చిత్రపటం మూల పడి వేయడంపై అధికారుల నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేవలం వర్ధంతి జయంతి రోజు మాత్రమే గొప్పలుగా ప్రచారాలు చేస్తారు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేసి ఆయన అడుగుజాడల్లో నడవాలని చెప్పే అధికారులు ఇలా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పలు గుసగుసలు వినిపిస్తున్నాయి. కనీసం చిత్రపటం గోడకి కూడా పెట్టకుండా పక్కన పడేయడం సరైన పద్ధతి కాదని లేదా ఫోటో ఒకవేళ పాడైపోతే తీసి జాగ్రత్తగా ఉంచాలి తప్ప ఇలా నలుగురు తిరిగే ప్రదేశంలో నిర్లక్ష్యంగా పడి వేయడం సరికాదని మండల ప్రజలు అంటున్నారు వీఆర్వోలో కూర్చున్న గదిలోనే కనీసం విఆర్వోలు కనీసం ఈ చిత్రపటంపై కనీసం అవగాహన లేకపోవడం చాలా దారుణమని పలువురు విమర్శిస్తున్నారు ఇప్పటికైనా స్వాతంత్ర సమరయోధులు దేశం కోసం త్యాగాలు చేసిన వారి చిత్రపటాలను జాగ్రత్తగా భద్రపరచాలి ఆ చిత్రపటాలకు విలువ గౌరవం ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రియల్ ఎస్టేట్ భూములకు అనుమతులు తప్పనిసరి

జెసి అశుతోష్ శ్రీవాస్తవ

విశాలాంధ్ర-కొమరాడ: వ్యవసాయ భూములు రియల్ ఎస్టేట్ గా చేస్తే అనుమతులు తప్పనిసరి గా చేసుకోవాలని ఇంచార్జ్ సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పలువురు పెట్టుకున్న ల్యాండ్ కన్వర్షన్ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ గా వివిధ అవసరాల కోసం వ్యాపారిత్య చేసుకునేందుకు తప్పనిసరిగా ల్యాండ్ కన్వర్షన్ చేసుకోవాలని సూచించారు. అక్కడ ఉన్న విధివిధానాలకు అనుకూలంగా వ్యవసాయ భూములను మార్పు చేసి అమ్మకాలకు అవసరాలకు ప్రభుత్వం నుంచి అన్నారు. మండల కేంద్రంలో గురుకుల బాలుర పాఠశాల సమీపంలో ల్యాండ్ కన్వర్షన్కు దరఖాస్తు చేసుకున్న వారి భూములను పరిశీలించి హద్దులను వివరాలను స్థానిక రెవిన్యూ అధికారులన అడిగి తెలుసుకున్నారు. కన్వర్టేషన్ సమయంలో ప్రభుత్వానికి చెల్లించిన రుసుముల చెల్లించిన అనంతరం పరిశీలనకు వచ్చి అక్కడ రికార్డులను పరిశీలించి పరిసరాలను పరిశీలించిన తర్వాత ప్రభుత్వం అనుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో కొమరాడ తహసిల్దార్ ఏ సాయి కామేశ్వరరావు, మండల సర్వేయర్ వంశీకృష్ణ, ఆర్ ఐ శంకర్రావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

త్వరితగతిన సమస్యలు పరిష్కారం చేస్తాం

ఐటిడిఏ పిఓ అపూర్వ భారత్

విశాలాంధ్ర- మోతు గూడెం : చింతూరు ఐటిడిఏ పిఓ అపూర్వ అధ్వర్యంలో ఏపీ జెన్కో గెస్ట్ హౌస్ మీటింగ్ హాల్ నందు జెన్కో మరియు ఐటిడిఏ అనుబంధ శాఖలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలతో మోతుగూడెం పలు సమస్యలపై సమావేశం నిర్వహించడం జరిగింది. మోతుగూడెం లొ డ్రైనేజీ వ్యవస్థ , పట్టా భూములు, త్రాగు నీరు, జెన్కో గెస్ట్ రూమ్స్ సమస్యలు పై చర్చించారు. తదుపరి ప్రాథమిక హెల్త్ సెంటర్ కన్స్ట్రక్షన్ కోసం సదరు జెన్కో మరియు తహశీల్దార్ వారితో చర్చించి వెంటనే ప్రాథమిక హెల్త్ సెంటర్ యొక్క భూమి ని గుర్తించి ప్రక్రియని వేగవంతం చేయాలని ఆదేశించారు. స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు కోరటం జరిగినది. ఈ సందర్భంగా పిఓ అపూర్వభరత్ మాట్లాడుతూ ఫోర్బే క్యాంప్, ఒడియా క్యాంప్, ఇంతలూరు వాగు మరియు తడికవాగు గ్రామాల్లో విద్యుత్ సదుపాయం కొరకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుంది తెలియజేశారు . 2016 లో మంజూరు అయిన ఇళ్ళ నిర్మాణాలు ఆగి పోయిన వాటి గురించి అడగ్గా దానికి సంబంధించిన శాఖతో చర్చించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాము అని అన్నారు.

జాతీయ భద్రతకు ప్రజలు భాగస్వామ్యం అవ్వాలి

విశాలాంధ్ర -హుకుంపేట: జాతీయ భద్రతకు ప్రజలు భాగ స్వామ్యం అవ్వాలని ఆపరేషన్ సిందూర్ దేశం మొత్తం సైన్యానికి మద్దతు ఉందని బిజెపి అల్లూరు మాజీ అధ్యక్షులు పాంగి. రాజారావు అన్నారు.మండల కేంద్రంలోని పహాల్గం ఉగ్రదా దాడికి ప్రతికరం భారత చేపట్టిన ఆపరేషన్ సింధూరు విజయాన్ని పురస్క రించుకొని దేశానికి సేవలు అందిం చిన భారత సైనికుల సౌర్యాన్ని గౌరవిస్తూ దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించే జవాన్లకు సంఘీభావం మండల కేంద్రంలో మంగళవారం కూటమి నాయకులు స్థిరంగా ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో స్థానిక శ్రీ మోద కొండమ్మ ఆలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేప ట్టారు. జాతీయ జెండా లను పట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సైనికులు బోర్డర్లు చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్క పౌరులు గుర్తించి మద్ద తుగా ర్యాలీ చేపట్టాలని ఆయన అన్నారు. ఉగ్రవాదు లు భారతదేశ పైకి కన్నెత్తి చూడని విధంగా భారత సైనికులు యుద్ధాన్ని ప్రతిఘటించా రన్నారు. సింధూ రాన్ని తడిస్తే ఎలా ఉంటదో భారత్ సైనికులు చూపిం చారన్నారు. ఇప్పటికైనా భారత్ పై దాడిని చేయాలను కున్న ఆలోచన లని చూసిన భయం కలిగే విధంగా భారత సైనికులు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాంబే. బాలకృష్ణ,సర్పంచులు బాకూరు వెంకటరమణ, తామర్ల సత్యనారాయణ, పాండురంగ స్వామి, పాడి బాలన్న. మండల అధ్యక్షుడు పాంగి గసన్న. నాయకు లు మత్స్యకొండ బాబు, తదిత రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే మరణించిన పాంగి ఇస్తారే మరణించింది...

బాధిత కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షలు చెల్లించాలి
ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు
సాగిన ధర్మన్న పడాల్ డిమాండ్

విశాలాంధ్ర-జిమాడుగుల: కొయ్యూరు మండలం మూలపేట పంచాయితీ జాజుల బంధ కొండ శివారు పీవీటీజీ గ్రామంలో గత వారం రోజుల నుండి పాంగి ఇస్తారే(7) సంవత్సరాలు గత వారం రోజు నుండి జ్వరంతో బాధపడుతూ 20 తేదీ సాయంత్రం మూడు గంటలకు మరణించగా మరో 5 మంది చిన్నారులు జ్వరాలతో బాధపడుతున్నారు.1 పాంగి నారిక .8 సంవత్సరాలు 2.జి. జీవ7 సంవత్సరాలు 3.కోర్ర ప్రమీల 6. సంవత్సరాలు 4. మర్రి కరుణ 7. సంవత్సరాలు 5. మర్రి దేవి.3. సంవత్సరాలు నాకు లేదు జ్వరాలతో బాధపడుతున్నరు. జాజుల బంద గ్రామం నుండిడౌనూరు పిహెచ్ కి వెళ్లాలంటే 30 కిలోమీటర్లు దూరం వెళ్ళవలసి ఉంది.ఈగ్రామంలో మంచినీరు సౌకర్యాలు లేకపోవడంతో. గడ్డలో ఊటనిరు త్రాగడం వలన జ్వరాలు వస్తున్నాయి. గతంలో ఇంటింట కొళాయిలు వేశారు కానీ. మోటర్ బిగించకపోవడంతో గడ్డ నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. పంచాయతీ అధికారులు పరిశీలించి త్వరలోనే మోటార్ వేస్తామని చెప్పి వెళ్లి ఇప్పటికీ తిరిగి చూడలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ గ్రామాల్లో వెంటనే మోటర్ బిగించి మంచినీరు గ్రామంలో అందించాలని ఆదివాసి గిరిజన సంఘంగా డిమాండ్ చేస్తున్నాంఅలాగే ఈగ్రామం జాజుల బంద గ్రామం నుండి పిత్ర గడ్డ గ్రామం వరకు సరైన రోడ్డు సౌకర్యం లేదు సౌకర్యం లేకపోవడంతో హాస్పిటల్ కు వెళ్లాలంటే డోలి మోతలు తప్పడం లేదు మిగతా అవసరాలకు కూడా అనేక ఇబ్బందులు గురవుతున్నారు.గత 2023వ సంవత్సరంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి మెట్టల్ రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేశారు. రోడ్డు పనులు సక్రమంగా చేయకుండా మధ్యలో రోడ్డు పనులు నిలుపుదల చేశారు. దీనివల్ల పిత్రి గడ్డ గ్రామం నుండి జాజుల బంద గ్రామం వరకు రోడ్డు సౌకర్యం లేదు.తక్షణమే మంచినీరు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యుత్ కోతలకు నిరసనగా స్థానికుల ఆందోళన

విశాలాంధ్ర-సాలూరు: సాలూరు పట్టణం లో మూడు రోజులపాటు అనగా 19, 20, 21 తేదీలలో నిర్వహించిన శ్రీ శ్యామలాంబ అమ్మ వారి పండుగ లో పట్టణ ప్రజలు చెప్పుకోలేని రీతిలో విద్యుత్ కోతలను ఎదుర్కొన్నారు. సోమవారం తొలేళ్ళ ఉత్సవం రోజున అదేరీతిన మంగళవారం సిరిమానో త్సవం రోజున కూడా రోజంతా విద్యుత్ లేకపోవడం తో పండుగకి వచ్చిన ప్రజలు విసుగు చెందారు. బుధవారం అనుపోత్సవం రోజున కూడా చాలా వీధులకు విద్యుత్ సరఫరా లేనందున వారంతా ఆందోళనకు దిగారు. చినబజారు సెంటర్ లో గొట్టాపు వీధి చెందిన మహిళలు మంగళవారం మెయిన్ రోడ్ మీదకి వచ్చి ధర్నా చేపట్టారు. బుధవారం చినకుమ్మరి వీధికి చెందిన ప్రజలు మెయిన్‌రోడ్ పై బైఠాయించి తమ నిరసనను తెలియజేశారు. గడిచిన మూడు రోజుల నుండి విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని దీనితో ఇంటికి వచ్చిన బంధువులకు తీవ్ర అసౌకర్యం కలిగిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అలాగే రామకాలనీలో పండుగకి వచ్చిన బంధువులు నిరసన తెలుపు తూ పండుగకు వచ్చిన వారు వెంటనే తిరిగి తమ స్వగ్రా మాలకు పయనమయ్యారు. విద్యుత్ కోతలు ఉండవని మంత్రి పక్క వీధిలో ఉన్నామని బంధువులు చెబితే వచ్చామన్నారు. వాస్తవ పరిస్థితి చూసి విసుగుచెంది తిరుగు ప్రయాణం అవుతున్నామని వారంతా వాపోయారు. విద్యుత్ లేకపోవడంతో చిన్నారులు, వృద్ధులు తల్లడిల్లిపోతున్నారని తెలిపారు. ఇళ్ళకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో మోటారు తో తాగునీటిని తోడుకునే అవకాశం లేకపోయిందని దీంతో నీటి ఇక్కట్లు అధికమయ్యాయన్నారు. అవకాశం ఉన్నవారు జనరేటర్లను ఏర్పాటు చేసుకుని నీటిని తోడుకున్నారని, పేదవాళ్ల పరిస్థితి ఏమిటని అధికారులను నిలదీశారు. పండగ నిర్వహణ తీరుపట్ల బంధువులు పెదవి విరిస్తూ వెళ్లిపోతున్నారని మహిళలు ఆవేదన చెందారు.

జిల్లాలో ప్రతి రోజూ యోగాంధ్ర కార్యక్రమాలు: కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ఈనెల 21 నుంచి జూన్ 21వరకు ప్రతి రోజూ యోగాంధ్ర కార్యక్రమా లను నిర్వహించేలా ప్రణాళికను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలను బుధవారం ప్రారంభించామన్నారు. గ్రామ, వార్డు, మండల, జిల్లా స్థాయిలో కార్యక్రమా లను నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి రోజూ యోగాంధ్ర కార్యక్రమాలు జరిగేలా ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కార్యక్రమాలకు రూపకల్పన చేశామని అన్నారు. పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని, లఘు చిత్రాలను రూపొందించి ప్రజల్లో అవగాహన కల్పించనున్నామని పేర్కొన్నారు. ఉత్తమ యోగా పాట, ఉత్తమ యోగా పెయింటింగ్, ఉత్తమ యోగావ్యాసంపై వివిధ పోటీలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. యోగాలో ప్రజలం దరూ భాగస్వాములు అయ్యేలా మాస్టర్ ట్రైనీలతో శిక్షణ ఇవ్వనున్నా మని, ఇందులో రైతులు, వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్ తదితర శాఖల సమన్వయంతో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈసమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, ప్రోగ్రాం అధికారి డా. టి. జగన్మోహన్ రావు, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి డా. టి.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

మంచం పడుతోన్న మన్యం...!

విశాలాంధ్ర-జియ్యమ్మ వలస: మన్యం ఇప్పుడిప్పుడే రోగాలతో మంచం పడుతుంది. ముఖ్యంగా విషజ్వరాలతో వణికిపోతుంది.పదుల సంఖ్యలో గిరిజనులు ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు.ఇందులో చిన్న పిల్లని ఎక్కువ బాధితులు అవుతున్నారు ఇందుకోసం జిల్లా ఆరోగ్య శాఖ జిల్లా వైద్య విధాన పరిషత్ ముందస్తు చర్యలు తీసుకోకపోతే తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే మండలంలోని బియ్యమ్మ వలస రావాడ రామభద్రపురం సిహెచ్ సీ లతో పాటు చిన మేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రం ఒకటి ఉంది . అయితే ఎక్కువ మంది జ్వర పీడితులు చిన మేరంగి సామాజిక ఆసుపత్రి లోనే వచ్చి చేరుతున్నారు. గత మూడు రోజులుగా ఈ ఆసుపత్రికి వచ్చి చేరిన వారిలో అర్నాడ పంచాయతీ నుండి ఊయక తాత బాబు ఊలక నవీన్ (వీరిద్దరూ వనజ గ్రామస్తులు) ఊలక గౌతమి ఊలక మీనాక్షి మండంగి వరలక్ష్మి(వీళ్ళ ముగ్గురు కొత్తవలస గ్రామస్తులు) అర్నాడ గ్రామం నుండి తాడంగి దిలీప్ కుమార్ ఉన్నారు వీరిలో గ్రామానికి చెందిన కొండ గౌరె ఋషి లక్ష్మీపేట గ్రామం మండంగి సింధు కొండ సిరిపి గ్రామం వీరితోపాటు కిడిగేసు గ్రామానికి చెందిన ఆరిక ఋషి(14 నెలలు) తోయక సహస్ర జియ్యమ్మ వలస గ్రామం అలాగే నంది వానివలస గ్రామం నుంచి బూర్జి శైలజ బూర్జ నందు పిప్పల భద్ర గ్రామం నుంచి కొప్పర తిరుపతిరావు అనే 13 మందిరోగులు చేరి చికిత్స పొందుతున్నారు వీరిలో అత్యధికులు గిరిజనమే. అందులో 18 సంవత్సరాలు లోపు వారు కావడం గమనార్హం.ఈ రోగుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ప్రస్తుతం వీరంతా చినమేరంగి ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ప్రస్తుత వర్షాకాలం ప్రవేశించిన తరుణం నుండి పూర్తయ్యే వరకు వైద్య ఆరోగ్యశాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ పంచాయతీరాజ్ గ్రామీణ నీటిపారుదల శాఖలో తగు చర్యలు తీసుకొని విష జ్వరాలు అదుపులో ఉండేటట్లు చూడాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి